# విద్యార్థులు లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలి



బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి







- చదువుతోపాటు క్రీడలకూ ప్రాధాన్యం ఇవ్వాలి
- బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్‌రెడ్డి

**మిడ్జిల్, ఆగస్టు 27, (నేటి దర్శిని):** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కోసం క్రమశిక్షణతో కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్‌రెడ్డి సూచించారు. విద్యతోపాటు క్రీడల్లోనూ రాణిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆయన అన్నారు. మిడ్జిల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ద్వితీయ సంవత్సరం విద్యార్థుల ఆధ్వర్యంలో గురువారం ఫ్రెషర్స్ పార్టీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ తిరుపతయ్యతో పాటు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ అశ్రఫ్ ఉన్నిసా, బాదేపల్లి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ తంగెళ్ల జ్యోతి , బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గౌస్, ఎస్టీ సెల్ నాయకులు శంకర్‌నాయక్, శ్రీనివాస్‌నాయక్ తదితరులు హాజరయ్యారు. అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అధ్యాపకులు చేస్తున్న కృషిని అభినందించారు. విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధమై ఉన్నత ఉద్యోగాలను సాధించే దిశగా ముందుకు సాగాలని సూచించారు.

**క్రీడలతో ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం**

చదువుతోపాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని జనార్దన్‌రెడ్డి అన్నారు. ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధును స్ఫూర్తిగా తీసుకుని క్రీడా రంగంలో ప్రతిభను చాటాలని విద్యార్థులకు సూచించారు. కళాశాలకు తనవంతుగా క్రీడా సామగ్రిని అందజేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు ప్రతిరోజూ కొంత సమయం క్రీడలకు కేటాయించేలా అధ్యాపకులు ప్రోత్సహించాలని కోరారు.

**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

ఫ్రెషర్స్ పార్టీ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన నృత్యాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అధ్యాపకులు చరణ్, సుష్మ, కారంజీరావు, శ్రావణ్‌కుమార్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, నర్సింహులు, అక్తర్‌అలీ, విజయంతి, సంధ్యారాణి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రామాసిపల్లి మైసమ్మ ఆలయ నిర్మాణానికి ప్రత్యేక పూజలు



**తలకొండపల్లి, ఆగస్టు 27, (నేటి దర్శిని):** తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ గ్రామ శివారులోని రామాసిపల్లి మైసమ్మ దేవాలయ నిర్మాణ పనులకు గురువారం గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ వానరాసి రాములమ్మ, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసమూర్తి అమ్మవారికి పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టారు. ప్రసిద్ధిగాంచిన రామాసిపల్లి మైసమ్మ ఆలయ నిర్మాణంలో భాగంగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆలయ స్లాబ్ నిర్మాణానికి సహకరించనున్నట్లు తెలిపారు. అనంతరం భక్తుల సహకారంతో ఆలయ నిర్మాణాన్ని పూర్తిచేయనున్నట్లు సర్పంచ్ వానరాసి రాములమ్మ తెలిపారు. బోనాల వేడుకలు పూర్తయిన అనంతరం ఆలయ నిర్మాణ పనులను ప్రారంభిస్తామని ఆమె పేర్కొన్నారు. ఆలయ నిర్మాణంలో భక్తులు భాగస్వాములై తమవంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ రంగారెడ్డి జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు ముజిబుర్ రెహ్మాన్, ఉపసర్పంచ్ శివ విజయలక్ష్మి విజయ్‌కుమార్, ఏఎంసీ డైరెక్టర్ సి. వెంకటేష్‌రెడ్డి, అశోక్‌బాబు, విష్ణువర్ధన్, వార్డు సభ్యులు శేఖర్, శ్రీశైలం, నాయకులు ప్రకాష్‌గౌడ్, పెంటయ్యగౌడ్, రాఘవేందర్‌గౌడ్, పి. రాజు, బుచ్చయ్య, పి. సుదర్శన్, జి. విజయ్, వద్దె సాయి, సి. రాము, కారోబార్ రవి, పూజారి అజయ్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.


# సంకటోని పల్లిలో గ్రామసభ



**ఆమనగల్లు, ఆగస్టు27 (నేటి దర్శిని);** రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 8 వ వార్డ్ సంకటోన్ పల్లి 209 వ బూత్ లో గురువారం ఆ వార్డు లో గ్రామసభను నిర్వహించారు. ఓటర్ల జాబితా డ్రాఫ్ట్ ప్రచురణకు సంబంధించి గ్రామ సభలో వార్డులోని ఓటర్ల జాబితాలో వచ్చిన తమ పేర్లు వివరాలు సరిగ్గా పరిశీలించుకునే విధంగా వార్డులోని ఓటర్లకు పలు సూచనలు ఇచ్చారు. తప్పులు ఉన్నట్లయితే తమ గుర్తింపు కార్డు నకలను జతపరిచి పూర్తి వివరాలు బి ఎల్ ఓ లకు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఏనమళ్ళ రమేష్,బిఎల్ఏ దేవరశెట్టి మహేష్,బిఎల్ ఓ కంఠం చంద్రకళ,వెంకట్ రెడ్డి,కంఠం వెంకటయ్య ,రాజశేఖర్,శ్రీను,దస్తగిరి, యాదగిరి,చంద్రమౌళి, అమూర్తయ్య,

# ఆగస్టు 30న లయన్స్ కంటి ఆసుపత్రులు విజన్ సెంటర్ల ప్రత్యేక సమావేశం

- అంధత్వ నివారణే లక్ష్యంగా లయన్స్ విజన్ సేవలకు మరింత ఊతం
- సేవా కార్యక్రమాలపై సమీక్ష భవిష్యత్ కార్యాచరణపై చర్చ
- మల్టిపుల్ డిస్ట్రిక్ట్ విజన్ కోఆర్డినేటర్ చెన్నకిషన్ రెడ్డి



**ఆమనగల్లు, ఆగస్టు27(నేటి దర్శిని):** సమాజంలో అంధత్వాన్ని నివారించడంతో పాటు, దృష్టి లోపాలతో బాధపడుతున్న వారికి మెరుగైన నేత్ర వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా లయన్స్ ఇంటర్నేషనల్ మల్టిపుల్ డిస్ట్రిక్ట్ 320 పరిధిలోని లయన్స్ కంటి ఆసుపత్రులు,విజన్ సెంటర్ల సేవలను మరింత విస్తృతం చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టనున్నట్లు మల్టిపుల్ డిస్ట్రిక్ట్ విజన్ కోఆర్డినేటర్ లయన్ చెన్నకిషన్ రెడ్డి తెలిపారు. లయన్స్ ఇంటర్నేషనల్ మల్టిపుల్ డిస్ట్రిక్ట్ 320కు 2026--27 సంవత్సరానికి విజన్ కోఆర్డినేటర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కంటి ఆసుపత్రుల చైర్‌పర్సన్లు, కార్యదర్శులకు ఆయన ప్రత్యేక సందేశం పంపించారు. మల్టిపుల్ డిస్ట్రిక్ట్ పరిధిలో లయన్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో సేవలందిస్తున్న కంటి ఆసుపత్రులు,విజన్ సెంటర్లు తదితర నేత్ర వైద్య సేవా సంస్థలన్నింటితో సమన్వయంతో పనిచేయాలన్నదే తన సంకల్పమని పేర్కొన్నారు. నేత్ర వైద్య సేవల రంగంలో పనిచేస్తున్న వారందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి, పరస్పరం ఆలోచనలు, అనుభవాలను పంచుకోవడం ద్వారా సేవలను మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరువ చేయవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా తమ ప్రాంతంలోని ప్రజలు అంధత్వం, దృష్టి వైకల్యాలను అధిగమించేలా సహాయపడటం లయన్స్ ప్రధాన లక్ష్యంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో 2026 ఆగస్టు 30న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు సికింద్రాబాద్ లయన్స్ భవన్‌లోని భవర్‌లాల్ జైన్ ఆడిటోరియంలో లయన్స్ కంటి ఆసుపత్రులు,విజన్ సెంటర్ల చైర్‌పర్సన్లు, కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు చెన్నకిషన్ రెడ్డి వెల్లడించారు. సమావేశం అనంతరం మధ్యాహ్న భోజన ఏర్పాట్లు, మల్టిపుల్ డిస్ట్రిక్ట్ పరిధిలోని అన్ని లయన్స్ కంటి ఆసుపత్రులు,విజన్ సెంటర్ల చైర్‌పర్సన్లు,కార్యదర్శులు తమ సంస్థల సేవా కార్యక్రమాలు,సాధించిన ప్రగతికి సంబంధించిన నివేదికలతో సమావేశానికి హాజరుకావాలని ఆయన కోరారు. ప్రతి కంటి ఆసుపత్రి,విజన్ సెంటర్ తమ కార్యకలాపాలు, సేవా ఫలితాలను వివరించేందుకు ఐదు నిమిషాల సమయం కేటాయించనున్నట్లు తెలిపారు. ఆసుపత్రులు, విజన్ సెంటర్లు చేపడుతున్న కార్యక్రమాలను పరస్పరం తెలుసుకోవడంతో పాటు మంచి సేవా విధానాలను ఇతర ప్రాంతాలకు విస్తరించడం, నేత్ర వైద్య సేవల్లో ఎదురవుతున్న సమస్యలను చర్చించడం, భవిష్యత్ కార్యక్రమాలకు సమష్టి కార్యాచరణ రూపొందించడం వంటి అంశాలకు ఈ సమావేశం ఉపయోగపడనుంది. లయన్స్ సంస్థకు నేత్ర సంరక్షణ అత్యంత ప్రాధాన్యమైన సేవా రంగాల్లో ఒకటని, మల్టిపుల్ డిస్ట్రిక్ట్ 320 పరిధిలో అందుబాటులో ఉన్న సేవా వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ద్వారా అవసరమైన ప్రతి ఒక్కరికీ నేత్ర వైద్య సేవలు చేరేలా కృషి చేయాలని చెన్నకిషన్ రెడ్డి ఆకాంక్షించారు. అన్ని లయన్స్ కంటి ఆసుపత్రులు,విజన్ సెంటర్ల బాధ్యులు సమావేశానికి తప్పనిసరిగా హాజరై,తమ నివేదికలను సమర్పించి, సమావేశాన్ని విజయవంతంగా, అర్థవంతంగా నిర్వహించేందుకు సహకరించాలని మల్టిపుల్ డిస్ట్రిక్ట్ విజన్ కోఆర్డినేటర్ లయన్ జి.చెన్నకిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు బాలకృష్ణ , శ్రీను, చైర్మన్లు , క్లబ్ పిఆర్‌ఓ ఎంఏ.పాషా తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా జైలులో భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ డి.జానకి సమీక్ష

- భద్రతా పరంగా పటిష్ట చర్యలు చేపట్టాలని జైలు సూపరింటెండెంట్‌కు సూచనలు





**మిడ్జిల్, ఆగస్టు 27, (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో) :** మహబూబ్‌నగర్ పట్టణంలోని జిల్లా జైలును జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ సందర్శించి, జైలులోని భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా జైలు సూపరింటెండెంట్ తో కలిసి జైలు పరిసరాలు, భద్రతా విధానాలు, సెక్యూరిటీ పాయింట్లను పరిశీలించి, భద్రతాపరంగా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. జైలు భద్రతకు సంబంధించి సెక్యూరిటీ పాయింట్ ఆఫ్ వ్యూలో అవసరమైన సూచనలు, సలహాలను జిల్లా ఎస్పీ జైలు సూపరింటెండెంట్‌కు జారీ చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అప్రమత్తంగా ఉండాలని, భద్రతా ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. జైలు భద్రత విషయంలో పోలీసు శాఖ మరియు జైలు శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, భద్రతా ప్రమాణాలను మరింత బలోపేతం చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ సందర్శనలో జైలు సూపరింటెండెంట్ కాళిదాస్, ఆర్.ఐ అడ్మిన్ కృష్ణయ్య జైలు అధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా నాగోలు గ్రామంలో శ్రీ కాటమయ్య స్వామి బోనాలు ఉత్సవాలు..



**నాగోలు:ఆగస్టు27 (నేటి దర్శిని):** నాగోలు గ్రామంలో గౌడ కులస్థుల ఆరాధ్య దైవమైన శ్రీ కాటమయ్య( కంఠమేశ్వరస్వామి) బోనాలుఉత్సవాలు గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో గౌడ కులబాంధవులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. మహిళలు, సాంప్రదాయ దుస్తులు, దరించి, నెత్తిన బోనాలు ఎత్తుకుని మంగళవాయిద్యాలు, పోతురాజుల విన్యాసాల నడుమ ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. అనంతరం స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి తమ మొక్కుబడులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ్ సంఘం పెద్దలు కోలన్ నర్సింహగౌడ్, బద్దం వనుంజయ్ గౌడ్, బద్దం వెంకటేష్ గౌడ్, చెర్కు ప్రశాంత్గౌడ్, కోలన్ చంద్రశేఖర్గ్డ్, పల్లె సీతారాములుగౌడ్, ఇంద్రాల రమేష్ గౌడ్, బద్ధం మహేందర్ గౌడ్, సి. శ్రీదర్ గౌడ్, సిహెచ్ ప్రవీణ్ గౌడ్, బద్దం నరేందర్ గౌడ్, బద్దం శ్రీదర్ గౌడ్ పాల్గొన్నారు.

# కేలో ఇండియా సంసద్‌లో డీకే అరుణమ్మ,పీవీ సింధు సందడి





**మిడ్జిల్, ఆగస్టు 27, (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో):**

యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న కేలో ఇండియా సంసద్ కార్యక్రమం నందిగామ మండల పరిధిలోని సింబయాసిస్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీలో ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డీకే అరుణమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతర్జాతీయ బ్యాడ్మింటన్‌క్రీడాకారిణి పీవీ సింధు, ముస్కాన్ ఖాన్‌తో పాటు స్థానిక బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడల ప్రాధాన్యత, యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడం వంటి అంశాలపై చర్చించారు. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించేలా అవసరమైన వేదికలు, అవకాశాలు కల్పించాల్సిన ఆవశ్యకతను నాయకులు వివరించారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదలతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. చిన్న వయస్సు నుంచే ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి సరైన శిక్షణ, ప్రోత్సాహం అందిస్తే వారు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశం ఉంటుందని తెలిపారు. అంతర్జాతీయ క్రీడాకారిణి పీవీ సింధుతో పాటు ముస్కాన్ ఖాన్ పాల్గొనడంతో విద్యార్థులు, యువతలో ప్రత్యేక ఉత్సాహం నెలకొంది. యువత క్రీడలపై మరింత ఆసక్తి పెంచుకుని, క్రీడా రంగంలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. బంగ్లాలక్ష్మీకాంత్ రెడ్డి,రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి,స్థానిక బీజేపీ నాయకులు, విశ్వవిద్యాలయ ప్రతినిధులు, విద్యార్థులు, క్రీడాకారులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఎక్స్ రోడ్స్‌లో ఏఎస్‌బిఎల్ లెగసీ ప్రాజెక్ట్ ప్రారంభం




**హైదరాబాద్, ఆగస్ట్ 27 (నేటి దర్శిని)**

సెంట్రల్ హైదరాబాద్‌లోని ఆర్టీసీ ఎక్స్ రోడ్స్‌లో ఏఎస్‌బిఎల్ తన కొత్త నివాస ప్రాజెక్ట్ ఏఎస్‌బిఎల్ లెగసీని ప్రారంభించినట్లు ఏఎస్‌బిఎల్ సీఈఓ, వ్యవస్థాపకుడు అజితేష్ కొరుపోలు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ సుమారు 7.97 ఎకరాల్లో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్‌లో జి ప్లస్ 50 అంతస్తుల మూడు టవర్లు, 3, 4 బీహెచ్‌కే గృహాలు ఉన్నాయన్నారు. రూ.1.99 కోట్ల ప్రారంభ ధరతో అందుబాటులో ఉండే ఈ ప్రాజెక్ట్‌లో 74 వేల చదరపు అడుగుల క్లబ్‌హౌస్, 50కి పైగా సౌకర్యాలు, 73.25 శాతం ఓపెన్ స్పేస్ ఉన్నాయని తెలిపారు. సెంట్రల్ హైదరాబాద్‌లో గేటెడ్ కమ్యూనిటీలకు డిమాండ్ ఉన్నప్పటికీ, పెద్ద స్థలాల కొరత కారణంగా సరఫరా తక్కువగా ఉందన్నారు. లెగసీలో స్విమ్మింగ్ పూల్, బ్యాడ్మింటన్, ఫుట్‌సాల్, పికిల్‌బాల్, బాస్కెట్‌బాల్ కోర్టులు, క్రికెట్ నెట్స్, స్కేటింగ్ రింక్, జాగింగ్ ట్రాక్, పెట్ పార్క్ తదితర సౌకర్యాలు ఉన్నాయని పేర్కొన్నారు. 2017లో స్థాపితమైన ఏఎస్‌బిఎల్ ఇప్పటికే ఏఎస్‌బిఎల్ బ్రాడ్‌వే, ఏఎస్‌బిఎల్ ల్యాండ్‌మార్క్ వంటి ప్రాజెక్టులను చేపట్టినట్లు తెలిపారు.


# రుద్రారంలో ఈ నెల 30న ఘనంగా బోనాల పండుగ




**పటాన్ చెరు ఆగస్టు 27 (నేటి దర్శిని)**

సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రుద్రారం గ్రామంలో ఈ నెల 30వ తేదీన బోనాల పండుగను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు స్థానిక కౌన్సిలర్లు పాండు, లతా వెంకటేష్, సందీప్ గౌడ్, రాజు తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ.. గ్రామంలో ఏటా ఆనవాయితీగా నిర్వహించే బోనాల ఉత్సవాలను ఈసారి కూడా గ్రామ ప్రజలందరి సహకారంతో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. బోనాల పండుగ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనేలా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 30వ తేదీన ఉదయం నుంచే అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. అమ్మవారికి భక్తిశ్రద్ధలతో నైవేద్యాలు సమర్పించడంతో పాటు మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలు తీసుకుని ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకోనున్నట్లు తెలిపారు. అనంతరం ప్రత్యేక పూజలు, మొక్కులు, ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. బోనాల పండుగను పురస్కరించుకుని గ్రామంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని కౌన్సిలర్లు తెలిపారు. ఆలయ పరిసరాలను శుభ్రంగా ఉంచడం, భక్తుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడడం, తాగునీరు తదితర సౌకర్యాల కల్పనపై దృష్టి సారిస్తున్నామని చెప్పారు. పండుగ రోజున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా స్థానికులు, నిర్వాహకులు సమన్వయంతో పనిచేస్తారని తెలిపారు. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని కౌన్సిలర్లు పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ఐక్యంగా పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. యువత, మహిళలు, వృద్ధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రుద్రారం గ్రామంలో నిర్వహించనున్న బోనాల ఉత్సవాలకు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి కూడా భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కౌన్సిలర్లు ఆకాంక్షించారు.

# రాఖీ పండుగ సోదర సోదరీమణుల పవిత్ర బంధానికి ప్రతీక



**ఆత్మకూర్, ఆగస్టు 27 (నేటి దర్శిని)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ మండల ప్రజలకు బీర్ల ఫౌండేషన్ ఇన్‌చార్జి, ఓబీసీ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బత్తిని ఉప్పలయ్య గౌడ్ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బత్తిని ఉప్పలయ్య గౌడ్ మాట్లాడుతూ.. “రాఖీ పండుగ అనేది కేవలం రాఖీ కట్టుకునే పండుగ మాత్రమే కాదు.. జీవితాంతం ఒకరికొకరు తోడుగా నిలిచే అన్నాచెల్లెళ్ల ప్రేమానురాగాలకు ప్రతీక. చిన్ననాటి అల్లరి నుంచి జీవితంలోని ప్రతి అడుగులోనూ అక్కాచెల్లెళ్లకు అన్నదమ్ములు అండగా నిలవడం, అన్నదమ్ముల విజయాన్ని కోరుకుంటూ సోదరీమణులు ప్రేమతో ఆశీర్వదించడం ఈ బంధం గొప్పతనం. అన్నకు చెల్లెలు కట్టే రాఖీ ఒక దారపు ముడి కాదు.. ప్రేమ, నమ్మకం, ఆత్మీయతలతో వేసే జీవిత బంధం. చెల్లెలి కళ్లలో ఆనందం కనిపిస్తే అన్నకు అదే నిజమైన సంతోషం. అన్నకు ఏ కష్టం వచ్చినా చెల్లెలి మనసు తల్లడిల్లుతుంది. ఇలాంటి అపూర్వమైన సోదర--సోదరీమణుల బంధాన్ని ప్రతి ఒక్కరూ జీవితాంతం కాపాడుకోవాలి” అని అన్నారు. రాఖీ పండుగ సందర్భంగా ప్రతి ఇంట్లో ప్రేమానురాగాలు, సుఖసంతోషాలు వెల్లివిరియాలని, అన్నాచెల్లెళ్ల మధ్య అనుబంధం మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఆత్మకూర్ మండలంలోని అక్కాచెల్లెమ్మలు, అన్నదమ్ములు, యువతీ యువకులు, ప్రజలందరూ సంతోషంగా, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటూ హృదయపూర్వక రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# రాఖీ పౌర్ణమి వేడుకలకు కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వేదిక



● అనుబంధాల విలువలను విద్యార్థుల్లో పెంపొందించాలి : ప్రధానోపాధ్యాయుడు సి.హెచ్. రాజేష్నేటి






**పటాన్ చెరు ఆగస్టు 27(నేటి దర్శిని)**

ఆధునిక సమాజంలో మానవ సంబంధాలు, కుటుంబ బంధాల విలువలను విద్యార్థుల్లో పెంపొందించాల్సిన అవసరం ఉందని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు సి. హెచ్. రాజేష్ అన్నారు. ముత్తంగి డివిజన్ పరిధిలోని డి.ఎన్. కాలనీలో ఉన్న కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో రాఖీ పౌర్ణమి వేడుకలను గురువారం సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సి. హెచ్. రాజేష్, రాఖీ పండుగ కేవలం సోదర--సోదరీమణుల బంధానికే కాకుండా ప్రేమ, ఆప్యాయత, పరస్పర గౌరవానికి ప్రతీక అని తెలిపారు. విద్యార్థులు సాంకేతిక ప్రపంచంలో ముందుకు సాగుతున్నప్పటికీ, భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకుంటూ ఆనందోత్సాహాల మధ్య వేడుకల్లో పాల్గొన్నారు. ఉపాధ్యాయులకు కూడా రాఖీలు కట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం పటాన్‌చెరు మండల విద్యాధికారి నాగేశ్వర్ నాయక్, ఎస్ఐలు మహేశ్వర్ రెడ్డి, వినోద్‌లకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రత్యేక ఆకర్షణగా విద్యార్థులు రాఖీ పండుగ ప్రాముఖ్యతను తెలియజేస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలు నిర్వహించారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు, కాలనీ ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. “అనుబంధాలను బలపరచే పండుగ రాఖీ... సంస్కృతిని భవితరాలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత” అని సి. హెచ్. రాజేష్ పేర్కొన్నారు.

# రాఖీ బంధం ఆత్మీయతకు ప్రతీక

**వేములకొండ ఆడపడుచులకు ఉపసర్పంచ్ అంబటి సాయికుమార్ శుభాకాంక్షలు**



**వలిగొండ ఆగస్టు 27 (నేటి దర్శిని)**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వేములకొండ గ్రామంలోని అక్కాచెల్లెళ్లు, ఆడపడుచులకు గ్రామ ఉపసర్పంచ్ అంబటి సాయికుమార్ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనురాగం, నమ్మకానికి ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంబటి సాయికుమార్ మాట్లాడుతూ.. “అన్న అంటే ఆడపడుచులకు అండగా నిలిచే ఆత్మీయత.. చెల్లెలు అంటే అన్నకు అపురూపమైన అనుబంధం. రాఖీ కేవలం చేతికి కట్టే దారం కాదు.. జీవితాంతం ఒకరికొకరు తోడుగా ఉంటామనే ప్రేమకు, నమ్మకానికి ప్రతీక. అక్కాచెల్లెళ్ల సంతోషమే అన్నదమ్ముల సంతోషం” అని అన్నారు. వేములకొండ గ్రామంలోని ప్రతి ఆడపడుచు సంతోషంగా, గౌరవంగా జీవించాలన్నదే తన ఆకాంక్ష అని తెలిపారు. గ్రామ అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, గ్రామ ప్రజల సహకారంతో వేములకొండను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. రాఖీ పండుగ సందర్భంగా వేములకొండ గ్రామంలోని ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని, అన్నాచెల్లెళ్ల అనుబంధం మరింత బలపడాలని, ప్రతి ఆడపడుచు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఉపసర్పంచ్ అంబటి సాయికుమార్ ఆకాంక్షించారు.

